# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-3, సంచిక-9 15 డిసెంబర్- 2016 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## లోకవిద్య జ్ఞాన పంచాయితీలు - ఆవశ్యకత

మనం తెల్లారిలేస్తే మన జీవితం అంతా తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం చుట్టూనే తిరుగుతుంది. మొదటగా తిండి విషయానికొస్తే మొదటి కార్యక్రమం కాఫీ, టీలు. కాఫీ గింజలు, తేయాకు తయారు చేసే కార్మికులకు ఎటువంటి డిగ్రీలు లేవు. పశువుల్ని పెంచి పాల సరఫరా చేసేవారికి, వ్యవసాయం చేసి ధాన్యం, కూరలు, గింజలు పండించే వారికి ఎటువంటి డిగ్రీలు లేవు. ఒక ఇల్లు. ఆఫీసు, హోటల్, ఆసుపత్రి మొదలైనవి పరిశుభ్రంగా వుంచడానికి గృహోపకరణాలకై పనిచేసే స్వీపర్లు, చాకళ్ళు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్లు మొ॥ వారికి ఎటువంటి డిగ్రీలు లేవు. దైనందిన జీవితంలో కావల్సిన మంగలి, చెప్పులు కుట్టేవారు, ప్రయాణానికి మోటారు పరిశ్రమలో పనిచేసే కార్మికులు, చిరుతిళ్ళకై తినుబండారాల పరిశ్రమలో పనిచేసే స్త్రీ, పురుషులు, ప్యాకింగ్, గ్రేడింగ్ చేసే కార్మికులు, చిన్నవ్యాపారులు, తోపుడుబండివారు వీరిలో ఏ ఒక్కరికి డిగ్రీలు, డిప్లొమాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే మన దైనందిన జీవితంలో అను నిత్యం అవసరపడే తిండి, బట్ట, ఇల్లు రంగాలలో పనిచేసే వారెవ్వరికీ ఎటువంటి డిగ్రీలు లేవు. విద్య, వైద్యరంగాలలో కూడా కావల్సిన 'నిపుణులు'గా చలామణి అవుతున్నవారు తప్ప మిగతా వారెవ్వరికి ఎటువంటి డిగ్రీలు లేవు. ఒక్క మాటలో భారతదేశంలో 80 శాతం ప్రజలకు ఉన్నత చదువుల అవసరాలు లేవు. వీరినందరినీ ఉన్నత చదువులు చదివిన వారంతా కలిసి అజ్ఞానులని పిలవడం నేటి దురదృష్టకరమైన వాస్తవం. ఈ చదువులు చదవకుండా కొత్తగా సాంకేతిక పరిజ్ఞానంతో సృష్టించిన హైబ్రీడ్ నూతన వంగడాలతో, పెద్దప్రాజెక్టులతో వచ్చిన నీటితో, కొత్త పరిశోధనలో వచ్చిన పురుగుమందులతో చేసిన ఏక వంట విధానం, వ్యవసాయోత్పత్తులలో మునిగితేలిన రైతులంతా ఒక పక్క చర్మ వ్యాధులతో, క్యాన్సర్‌తో, అనావృష్టి, అతివృష్టితో గిట్టుబాటు ధరలు లేక, ఎగుమతులు లేక అప్పుల బారినపడి ఆత్మహత్యలు చేసుకుంటుంటే మరోపక్క స్థానిక వంగడాలతో బహుళ మరియు అంతరపంటలతో వ్యవసాయం చేస్తున్న పాతతరం రైతాంగం ఏ వ్యాధులు లేకుండా, అప్పులు, ఆత్మహత్యలు లేకుండా సంతోషంగా జీవించడాన్ని చూస్తున్నాం. స్థానిక ప్రజల అవసరాల మేరకు స్థానిక వనరులతో చిన్న నీటిపారుదల వ్యవస్థలతో, స్థానిక వంగడాలతో, సేంద్రీయ ఎరువుల వాడకంతో, ఆవుమూత్రం, వేపనూనెలాంటి స్వతసిద్ధమైన వ్యాది నివారణపద్ధతులతో వ్యవసాయం చేసేవారు డబ్బయితే పోగుచేయలేరు, కానీ ఆనందకరమైన జీవితం గడుపుతున్నారు.

అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ, స్థానిక వనరులు కొల్లగొడుతూ అతి చౌకగా తయారు చేసిన వస్తువులు ప్రపంచంలో ఎక్కడైనా అమ్ముకొని ధనవంతులు కావొచ్చనే విష సంస్కృతితో పాటు విషపూరిత మందులు, విషపూరిత రసాయనాలు, ఎరువులు, రెడిమేడ్ ప్యాక్‌డ్ ఆహారం ద్వారా ఒకపక్క బహుళజాతి సంస్థలు బలుస్తుండగా నేడు ప్రజలు ఎన్నడూ లేనంతగా రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టి.బి, ఎయిడ్స్, గుండెపోటు, గర్భసంచి తొలగింపులను ఎదుర్కొంటున్నాం, శాస్త్రీయ జ్ఞానం పేరుతో, అన్నిరకాల రాజకీయ మేధావులు, జ్ఞానులుగా చలామణి అవుతూ, దోపిడి వ్యవస్థకు ప్రతిరోజు వూడిగం చేస్తూ ఇదే అభివృద్ధిగా ప్రచారం చేస్తూ మెజారిటీ జ్ఞానులను అణచివేస్తున్న ఈ సందర్భంలో జ్ఞాని అంటే ఎవరు? జ్ఞాన పంచాయితీ అంటే ఏమిటి? వీటి అవసరం ఏమిటి? నిర్వచించాల్సిన సమయం ఆసన్నమయింది.

ప్రతీ వ్యక్తి తన పుట్టుకనుంచి తల్లిదండ్రుల ద్వారా, తన కుటుంబం, బంధుగణం ద్వారా, తన పరిశీలన ద్వారా, చివరగా తాను నిర్ణయించుకున్న వృత్తిలో గురువు ద్వారా జ్ఞానం సంపాయించుకుని, దానిద్వారా జీవనాధారం పొందుతూ సమాజంలో ప్రవేశిస్తాడు. ఈ జ్ఞాని బట్టలు ఉతకడం, వంటవండడం, క్షురకర్మ చేయడం, ఇంటి పనులుచేయడం, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, మరమ్మత్తులు, స్థానిక చెరువులకు, రోడ్లకు మరమ్మత్తులు చేయడం, వ్యవసాయం చేయడం, పశువులను పెంచడం, స్థానిక మురుగునీటి వ్యవస్థ నిర్మించి, నిర్వహించడం, శ్రమిస్తున్న సమాజాన్ని ఆహ్లాదపరచడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, శారీరక ఆనందోత్సాహలతో ఆటపాటలు, సాముగరిడీలు నిర్వహించడం ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఒక స్థానిక సంపూర్ణ వ్యవస్థను నిర్మించడానికి అవసరమయ్యే ఏదో ఒక పనిలో నిష్ణాతులుగా వుండడమే జ్ఞానం. ఆ జ్ఞానం కలిగిన వారంతా ఈ సమాజాన్ని నడుపుతున్నారు. కాబట్టి ఈ జ్ఞానుల అవసరం సమాజానికి కావాలి. కనుక ఈ జ్ఞానులు వారి జ్ఞానం అంతా సమానమే. ఈ జ్ఞానులందరు సమాజం గురించి మరింత మెలకువగా, సులువుగా మరింత ఉత్సాహంగా, ఆనందంగా నడపడానికి కావాల్సిన కార్యాచరణ పద్ధతి అవసరాలను సమస్యలను గుర్తించడం వాటి నివారణోపాయాలను చర్చించడమే పంచాయితీ. ఈ జ్ఞాన పంచాయితీలు గ్రామాల్లో కానీ, వస్తు మార్పిడి జరిపే సంతల వద్ద కానీ, మరే ఇతర ప్రదేశంలోనయినా జరపవచ్చు. వీరి ఏజండా సమాజంలోని ప్రతీ వ్యక్తి సర్వస్వతంత్రులుగా తగినంత సంపాయించుకొని సౌఖ్యవంతమైన జీవితం అనుభవించడానికి నిరంతరంగా కృషి చేయడానికే.

ఈనాడు అత్యున్నతమైన పార్లమెంటు దగ్గర నుండి, రాష్ట్రంలో శాసనసభ, స్థానిక పరిపాలనా సంస్థలైన మున్సిపాల్టీలు, పంచాయితీలు ఎన్నికల పేరుతో 5 ఏళ్ళ కొకసారి ఒక తంతు నిర్వహిస్తూ ఎన్నికయినవారు ప్రపంచంలోని సంపదనంతా తనొక్కడే ఎలా సంపాయించాలా అని ఆలోచించుకుంటూ శాసనాలు తయారుచేస్తున్నారు. వీరిమధ్య ప్రజలందరి గూర్చిన ఆలోచన లేకపోవడంతో తాము, తమ వర్గం, తమ పార్టీ ప్రయోజనాల గురించి మాత్రమే దైనందిన కార్యకలాపాలు జరుపుతున్నారు. సమాజంలోని ఇతర ప్రజల కష్ట నష్టాలతో ఏమాత్రం సంబంధంలేని వీరి ఆలోచన సంపద పోగేయడమే. దీనిలో భాగంగానే ప్రాపంచీకరణ, యాంత్రీకరణ, పెద్దప్రాజెక్టులు, బహుళజాతి పరిశ్రమలు మొదలైనవి. దీన్ని పూర్తిగా వ్యతిరేకించే జ్ఞానులందరి సమూహమే లోకవిద్యాధర సమాజం. ఈ సమాజ కర్తవ్యం నేడు ఎటువంటి చదువులేకుండా అధికారులు చెప్పేపని మాత్రమే చేసే చప్రాసీ ఉద్యోగానికి 7వ వేతన సంఘం చెప్పిన 18 వేల మూలవేతనం సుమారు 40 శాతం ఇతర భత్యాలు కలిపి నెలకు 25 వేల రూ.లు పొందుతుండగా, ప్రతీ జ్ఞానికీ ప్రతినెలా అంతే వేతనం కనీసం అందాలని అందరితోపాటు సమానంగా బతికే హక్కు కలిగి వుండాలని చెప్పడానికే స్థానిక ప్రాంతీయ, రాష్ట్ర వ్యాపిత, అంతిమంగా జాతీయ లోకవిద్యజనాందోళన జ్ఞాన పంచాయితీల లక్ష్యం.

- టి. నారాయణరావుతో కె.జె. రామారావు

## లోకవిద్య జనాందోళన లక్ష్య ప్రకటన

లోకవిద్యాజనాందోళనలో పనిచేసే మేము వివిధ సభలలో ప్రకటించిన తీర్మానాల సారాంశం

1. మన భారతదేశంలోని ప్రతీ వ్యక్తిలో తల్లిదండ్రులనుంచి గురువుల నుంచి తనంతట తాను విశ్లేషించడం ద్వారా ఒక జ్ఞాన భాండాగారం కలిగి వుంటారు. వారందరినీ మనం జ్ఞానులుగా గుర్తిస్తున్నాం.
2. జ్ఞానం పారంపర్యంగా గానీ, అనుకరించడం, విశ్లేషించడం ద్వారా గానీ సంపాదించుకోవచ్చు.
3. భారత ప్రజలంతా ఈ జ్ఞానం పైనే ఆధారపడి జీవనాధారం గడుపుతున్నారు.
4. ఈ జ్ఞానాలలో హెచ్చుతగ్గుల బేధాలు లేవు. అందరి జ్ఞానం సమానమే.
5. ప్రస్తుత ఆచరణలో వున్న కుల, మత, ప్రాంత, భాషా, లింగ బేధాలన్నీ మేం తిరస్కరిస్తున్నాం.
6. ప్రతీ వ్యక్తీ తన జ్ఞానం ద్వారానే సమాజంలో గుర్తింపబడతాడు. ప్రతీ జ్ఞానానికి సమానమైన విలువలు ఇవ్వడం జరగాలి.
7. ఇకనుంచి జరపబోయే రాజకీయ విశ్లేషణలో, ఆర్థిక ప్రణాళికల్లో గానీ, సామాజిక నిర్మాణంలో గానీ వృత్తి సంబంధిత విద్యలే గీటురాయి.
8. ప్రతీ వ్యక్తీ తన జ్ఞాన ఆధారిత వృత్తి ద్వారా సమాజానికి వస్తు రూపేణా లేదా సేవల రూపేణా తన జ్ఞానాన్ని అందించి ఆత్మగౌరవంతో బ్రతకగలిగే ఖచ్చితమైన వేతనాన్ని పొందేందుకు జన్మత:హ హక్కు కలిగి వున్నాడని దీన్ని మన ప్రాథమిక హక్కుగా గుర్తించడం జరుగుతోంది.
9. మనదేశంలో లభించే సహజ వనరులన్నింటి మీద అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని ఆనంద కరమైన జీవితాన్ననుభవించడానికి వినియోగించుకొనే హక్కు కలిగి వుండాలని గుర్తిస్తున్నాం.
10. సేవలు, మరియు వస్తువుల యొక్క ధర విలువ వాటిలో వుపయోగించే జ్ఞానంతో సమానమని మేం విశ్వసిస్తున్నాం.
11. అన్ని రకాల జీవనాధారాలకు సమానవేతనం మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సరిపోయే వేతనం ప్రభుత్వోద్యోగులకిచ్చే కనీస వేతనం పొందే హక్కు ప్రతీ భారతీయుడిది.
12. ఈ ఉద్దేశ్యాలతో పనిచేసే నూతన సమాజ నిర్మాణానికి లోకవిద్య జనాందోళన సభ్యులం అందరం ప్రచారం చేసి ప్రజల్ని సమీకరించి నూతన వ్యవస్థ నిర్మాణానికి, లక్ష్య సాధనకు తోడ్పడే శక్తులతో కలిసి కృషి చేస్తాం.

### 'జాతీయ కళాజ్ఞాన పంచాయితీ'

అక్టోబర్ నెలలో జరిగిన వారణాసి మహా పంచాయితీ తర్వాత మధ్యప్రదేశ్ ఇండోర్‌లోనూ, మహారాష్ట్ర ఔరంగాబాద్ లోనూ, సంజీవ్‌దాజి చౌరవతో నవంబర్ నెలలో జ్ఞాన పంచాయితీలు నిర్వహించడం జరిగింది.

షిర్డీకి దగ్గరలో, ఔరంగాబాద్‌కు 80 కి.మీ. దూరంలో వున్న వైజాపూర్‌లో కళాపై పెద్ద ఎత్తున జాతీయ కళా జ్ఞాన పంచాయితీ ఫిబ్రవరి 8, 9, 10 తేదీలలో నిర్వహించ బడుతుందనీ, ఈ సభకు "నిర్వాహక సమావేశాలు" జనవరి 7, 8 తారీకుల్లో ఔరంగాబాద్‌లో నిర్వహించ బడుతుందని సునీల్‌సహస్ర బుద్దే, విద్యాశ్రమం వారణాసి తెలియచేసారు.

# పెద్దనోట్ల రద్దుతో ఏర్పడిన సంక్షోభం-లోకవిద్యాధర సమాజం ముందున్న ప్రత్యామ్నాయం

భారత ప్రభుత్వం 500, 1000 రూ॥లు పెద్దనోట్లు 9 నవంబరు 2016 తెల్లారి  నుండి రద్దు చేసామని ప్రకటించింది. తద్వారా నల్లధనాన్ని వెలికితీయడం, దొంగనోట్ల రద్దు చేయడం, అవినీతి నరికట్టడంతోపాటు తీవ్రవాదులకు, ఇతర అసాంఘిక శక్తుల వద్దనున్న డబ్బును వెలికితీయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రధానంగా 80 శాతపు భారతదేశ లోకవిద్య ప్రపంచంలోని సమూహాల జీవనాధారాలు అతలాకుతలమయ్యాయి. ప్రభుత్వ చర్యకు అన్నీ వర్గాలనుండి సంపూర్ణ మద్దతు లభించిందన్న దాంట్లో ఎటువంటి సందేహం లేదు. అన్నిచోట్ల ప్రజలంతా చెప్పిన ఏకైక మాట తగినంతగా కొత్త చిన్ననోట్లను సరఫరా చెయ్యలేక పోవడంతో పెద్ద ఎత్తున ఇబ్బంది పడుతున్నామని. గతవారం నుంచి పెద్దఎత్తున 100, 50, 20 నోట్లు సరఫరా జరుగుతున్నాయని చెప్పినా నోట్ల ఇబ్బంది ఇంకా అధిగమించడం జరగలేదు. ఈ పెద్దనోట్ల రద్దువల్ల లోకవిద్య ద్వారా జీవించే చిరుద్యోగులు, దినసరి వేతనాల కూలీలు, తోపుడు బండివారు, చిన్నా, చితకా వ్యాపారస్తులు తమ ఉపాధి అవకాశాలను పూర్తిగా పోగొట్టుకోవడం కానీ, లేదా తక్కువ రాబడి పొందటం గాని జరుగుతోంది.

బడ్డీ దుకాణాదారులు, చిరువ్యాపారులు ఏ రోజుకారోజు డబ్బుతో ముడి సరుకులు కొని తినుబండారాలు, రోజువారీ పండ్లు, కాయకూరలు మొదలైనవి అమ్ముతారు. అమ్మకాలు తగ్గిపోవడం, తద్వారా పెట్టుబడికి డబ్బులేక స్థానిక అవసరాన్ని బట్టి వివిధ వడ్డీరేట్లతో పెట్టుబడి సమకూర్చే వడ్డీ వ్యాపారుల వద్ద కూడా డబ్బు లేకపోవడంతో ప్రజల జీవనాధారాలు బాగా దెబ్బతిన్నాయి. డబ్బు సరఫరా సరిపడా లేకపోవడంతో అప్పుల మీద సరుకులు కొనుక్కోవడంతోపాటు అప్పుల వూబిలోకి నెట్టివేయబడుతున్నారు. ఈ రోజు పెట్టిన పెట్టుబడికి అమ్మకాల ద్వారా వచ్చిన సొమ్ముపోగా మిగులు ధనం లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే లోకవిద్యాధర సమాజమంతా మెడమీద కత్తితో జీవితాలను గడుపుతున్నారు.

ఈ డబ్బులు లేకపోవడం పట్నాలు, పల్లెలలో రకరకాల ప్రభావాలు చూపుతోంది. వ్యవసాయ పెట్టుబడులు లేక శాశ్వతంగా ఒక పంటను కోల్పోయే ప్రమాదం తద్వారా జాతీయ స్థూల ఉత్పత్తి ఆదాయం తగ్గిపోవడానికి దారితీస్తున్నాయి. పెట్టుబడిలేక నిర్మాణరంగం ఆగిపోవడంతో వివిధ రకాల నిర్మాణ రంగంలో వున్న కార్మికులంతా ఉపాధి కోల్పోయి నీటి ఎద్దడిలో పంట ఆవిరైనట్లు ఈ వర్గమే ఆవిరయ్యే పరిస్థితి వచ్చింది.

కొత్త నోట్ల సరఫరా సరిపోయేనాటికి అన్ని రంగాలలోని వ్యక్తులు కుదుటపడటానికి కొంత సమయం పట్టినా ప్రస్తుత పరిస్థితిలో లోకవిద్యాధర సమాజం కొన్ని పాఠాలు నేర్చుకుంది. లోకవిద్యాధర సమాజంలోని ఉత్పత్తులకు సరయిన ధర చెల్లించాలని, అందరికి ప్రభుత్వోద్యోగాలతో సమానంగా వేతనం కావాలని ఉద్యమాన్ని నిర్మించే మనం ఒక్క డబ్బు సరఫరా ఆగిపోవడంతో ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలో తెలియని స్థితిలో వుండిపోయాం. ఏమైనా దైనందిన జీవితానికి కావల్సిన చిన్ననోట్ల లేదా వస్తుమార్పిడికి కావల్సిన ఆధారాలు లేకపోతే లోకవిద్యాధర సమాజం నిస్తేజమైపోతుందని అర్థమైంది. ఈ సమాజం యొక్క ప్రధాన కోర్కె నిరంతర ద్రవ్య సరఫరా కొరకు చిన్ననోట్ల అందుబాటు.

ఇన్నాళ్ళు బహుళజాతి సంస్థలు సమకూర్చే పెట్టుబడే అన్ని దేశాల్లోనూ ఆర్థిక లావాదేవీలను నిర్ణయిస్తుంటే ఈ రోజు ద్రవ్యం మీద ఎవరికి నియంత్రణ ఉంటుందో వారే మన జీవితాలను శాసించేస్థితికి, మన అస్వతంత్రతకు దారితీయడాన్ని చూడగలుగుతున్నాం. ఇటువంటి స్థితిలో లోకవిద్యాధర సమాజం తనను తాను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నది తద్వారా శాశ్వతంగా ప్రపంచ మార్కెట్ గుప్పిట్లోంచి స్థానిక మార్కెట్‌కు ఎలా ఎదగాలన్నదీ ఆలోచించాలి. లేకపోతే శాశ్వతంగా ఈ సమాజం జీవనాధారాలను పూర్తిగా కోల్పోతుంది. ఇటువంటి అంధకార పరిస్థితిలో వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు మనకు కాంతిరేఖలుగా గోచరిస్తాయి. ఒక వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యాలు, కూరలు కొనుక్కొని హోటల్‌వారు భోజనం, తినుబండారాలు సమకూర్చారు. మరోచోట దినసరి కూలీలకు భోజనం పెట్టి ధాన్యం కొలిచారు. మరొక మార్కెట్‌లో స్థానిక మార్కెట్ కమిటీ వారు 1, 2, 5, 10 రూ॥లు టోకెన్లు తయారుచేసి పెద్దనోట్లకు సరిపడా చిల్లర ఉదయం సరఫరా చేసి సాయంత్రం ఆ టోకెన్లన్ని వెనక్కు తీసుకొని డబ్బులుగా మార్చడం చేస్తున్నారు. రవాణా సౌకర్యాన్ని అందించి ప్రతిఫలంగా వ్యవసాయోత్పత్తులు, సరుకులు తీసుకోవడం జరిగింది. ఇది హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లోనూ, సిద్దిపేట మార్కెట్‌లోనూ శాశ్వత ప్రాతిపదికన తెలంగాణా ప్రభుత్వం అమలు జరుపుతోంది. పెద్దపెద్ద క్లబ్బుల్లో, రద్దీగా వుండే హోటళ్ళలో టోకెన్లు వాడటాన్ని; మార్కెట్ కమిటీ స్వీకరించింది. ఇతర ప్రాంతాల్లో మరొక పద్ధతిలో ప్రస్తుత పరిస్థితులను లోకవిద్యాధర సమాజం అధిగమించి ఉంటుందని, అది విస్తృతంగా ప్రచారంలోకి రాలేదని మేం నమ్ముతున్నాం.

వీటన్నిటివల్ల లోకవిద్యాధర సమాజం అర్థం చేసుకోవలసిందేమంటే తమ సమాజంలో తయారయ్యే వస్తువులు, వ్యవసాయోత్పత్తులు, ఇతర సేవలు తమ మధ్య మార్పిడి చేసుకోవడం కోసం బయటనుంచి వచ్చిన నోట్ల మీద ఆధారపడకుండా సాధ్యమైనంత వరకు వస్తుమార్పిడి లేదా మరొక ప్రత్యామ్నాయాన్ని ఆశ్రయించాలి. అది ఏవిధంగా వుండాలంటే ఒక వస్తువు లేదా సేవలు ఉపయోగింపబడిన జ్ఞానానికి సరిపడా విలువ కట్టబడాలి. ఇటువంటి ప్రత్యామ్నాయ విలువలు సృష్టించుకొని జ్ఞాన ఆధారిత మూల్యాన్ని చెల్లిస్తూ నూతన ద్రవ్య విధానాన్ని నిర్మించడమే లోకవిద్యాజనోందళన ముందున్న కర్తవ్యం.

**- డా॥ బి.క్రిష్ణరాజులు**

# సెప్టెంబర్ 21 నుండి 27 దాకా ఇండోర్‌లో వివిధ ప్రాంతాలలో జరిగిన జ్ఞాన పంచాయితీ సదస్సులపై నివేదిక

21 సెప్టెంబర్ 2016 నుండి ఏడు రోజులపాటు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ చుట్టుప్రక్కల వివిధ ప్రాంతాలలో లోకవిద్యా జనాందోళన ఆధ్వర్యంలో జ్ఞాన పంచాయితీలు నిర్వహించడం జరిగింది. కర్ణాటక రాష్ట్రం నుండి జె.కె సురేష్, శివరామక్రిష్ణ, తెలంగాణా, హైద్రాబాద్ నుండి ప్రొ॥ క్రిష్ణరాజులు ఉత్తరప్రదేశ్ నుండి దిలీప్ కుమార్ డిలీ, మహారాష్ట్ర నుండి కె.డి.ఎమ్. షిండేలతో పాటు స్థానిక లోకవిద్యాజనాందోళన బాధ్యుడు శ్రీసంజీవ్‌దాజీ పాల్గొన్నారు. ఈ వరుస సమావేశాల్లో చిన్నదుకాణదారులు, మహిళలు, ఆదివాసీలు, రైతులు, కార్మికులతోపాటు స్థానిక యువకులు పాల్గొన్నారు. ఇండోర్ ప్రెస్ క్లబ్‌లో లోకవిద్యా జనాందోళన ఒక పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సభల్లో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై విస్తృత చర్చ జరిపారు.

1. జ్ఞాన పంచాయితీ అంటే ఏమిటి? దీని స్వరూప స్వభావాలు, లక్ష్యం ఏమిటి?
2. సమాజంలోని ప్రతీ వ్యక్తీ తన వారసత్వంగానూ, స్థానిక సమాజం నుండి, తదితర గురువుల వద్ద నేర్చుకున్న జ్ఞానంతోటే జీవిస్తున్నారు కానీ విశ్వవిద్యాలయ చదువుల వల్ల కాదు. వారి జ్ఞానం విశ్వవిద్యాలయాల చదువులకే మాత్రం తీసిపోదు. పై పెచ్చు నేటి సమాజ ప్రధాన అవసరాలను ఈ స్థానిక జ్ఞానులు మాత్రమే తీరుస్తున్నారు. అందుచేత విశ్వవిద్యాలయాలలో చదివిన వారితో సమానంగా వీరికి కూడా వేతనం మరియు శాశ్వత ఉపాధి కల్పించాలి.
3. లోకవిద్యా బజారు ఆవశ్యకత.
4. లోకవిద్యా స్వరాజ్యంపై అవగాహనతోపాటు
5. మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్రలలో లోకవిద్యపై విస్తృతంగా చర్చలు జరిపేందుకు ప్రయత్నం చేయాలి.

వారణాసిలో అక్టోబరు 16న భైంసాసుర ఘాట్‌లో జరగబోయే వృత్తిదారుల, రైతుల, మహిళల, ఆదివాసీల మహాపంచాయతీలో పెద్ద ఎత్తున పాల్గొని లోకవిద్యా జ్ఞానులందరికీ ఏడవవేతన సంఘం సిఫార్సు మేరకు కనీస మూతవేతనం 18వేల రూ॥లు సాధించాలని చర్చించారు. 21 సెప్టెంబరున శివాజీనగర్ బస్తీలో వృత్తిదారుల సమావేశం, బుధవారం పేటలో చిన్నదుకాణదారుల సమావేశాలు జరిగాయి.

మొదటి సమావేశంలో శ్రీమతి నిర్మలా దేవిరే, శ్రీమతి వందనావాగ్మారే. శ్రీమతి గంగాబాయి, శ్రీ కైలాస్ అమృత్‌లు తమ జ్ఞానం ఆధారంగానే తాము బ్రతుకుతున్నామనీ, అందరి జ్ఞానం సమానమేననీ, అందరికీ కనీసవేతనం శాశ్వతంగా దొరకాలనీ ఆ నూతన సమాజ నిర్మాణం కోసం స్థానిక ఉత్పత్తులతో స్థానిక అవసరాలను తీర్చుకుంటూ కనీసం తమ ఉత్పత్తులలో 10% నుండి 25% వరకు వస్తు మార్పిడి పద్ధతిలో వ్యాపారం సాగిస్తే స్థానిక ఆర్థిక స్వావలంబన కలుగుతుందనీ, స్థానికంగా అందరూ ఒకరి కోసం మరొకరు పనిచేసే ఉత్పత్తి - వినిమయ సంస్కృతి నిర్మించాలని పేర్కొన్నారు.

22-9-2016న చంపాబాగ్, దౌలత్‌గంజ్‌లలో వృత్తిదారుల సమావేశాన్ని నిర్వహించి వృత్తిదారుల, రైతుల, ఆదివాసీల, మహిళల జ్ఞానం సమానమేనని అందరికి శాశ్వతంగా కనీస వేతనంగా నెలకు 18,000 రూ.లు వచ్చే విధంగా వ్యవస్థ నిర్మాణం జరగాలనే అభిప్రాయం వక్తీకరించారు. శ్రీ సిరాజ్‌భాయ్ జాలీవాలే, శ్రీమతి షేర్‌సింహ్ మొదలైనవారు పాల్గొన్నారు. అదే రోజు ఇండోర్ విలేఖరుల సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ సురేష్, క్రిష్ణరాజులు, దిలీప్ కుమార్‌డిలి, శివరామక్రిష్ణ, డి.ఎం. షిండే మరియు సంజీవ్‌దాజీ పత్రికా విలేఖరులకు జ్ఞాన ఆందోళన, అందరికీ శాశ్వతంగా ఉపాధి, జ్ఞానులెవరు అన్న విషయాలపై అనేక ప్రశ్నలకు జవాబులిచ్చారు.

23-9-2016న రైతుల మరియు ఆదివాసీల సమావేశం ఇండోర్‌కు 30 కి.మీ. దూరంలో, పాల్డీ గ్రామంలో నిర్వహించారు. 35 కి.మీ. దూరంలో ఉన్నా కాలీబిల్లోదా గ్రామంలోనూ 70 కి.మీ. దూరంలో ఉన్న కుర్దీగ్రామంలోనూ కూడా సమావేశాలు నిర్వహించారు. పాల్డీగ్రామ సర్పంచ్ సుమీర్ సింహ్ రాథోడ్, కైలాస్ సూర్యవంసీలు, కాలీచిల్లోదా సర్పంచ్ గణేష్ పర్మార్‌యాదవ్‌జీలు రైతుల జ్ఞానం గురించి విస్తృతంగా విశ్లేషించారు. కుర్దీగ్రామంలో ఆదివాసీ రైతులు శ్రీ సీతారామ్ కటారి, శ్రీ అమర్‌సింహ్‌నినామ, శ్రీ జగదీస్‌బాబా, శ్రీ రమేష్ బాబర్, శ్రీ గులాబ్ సింగ్ కటరే, శ్రీ పూల్‌చంద్‌ఘన్‌ష్యామ్ మొదలైనవారు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్యకర్తలతో చర్చించారు.

24-9-2016న ఇండోర్‌లోని దళిత బస్తీలో జరిగిన సభలో సామాజిక సంఘటన ప్రతినిధి శ్రీ ప్రకాష్ మహవరె, డా॥ తపన్ భట్టాచార్య, కాలిబిల్లోద్ సర్పంచ్, గణేష్ పర్మార్, యాదవ్‌జీతో పాటు జ్ఞాన పంచాయితీ జరిగింది.

25-9-2016న చందన్ నగర్‌లో శ్రీ సిరిజ్ భాయి, శ్రీ. జాలీవార్, శ్రీ బాబూ భాయితో పాటు పెద్ద ఎత్తున మహ్మదీయ వృత్తిదారులు పాల్గొన్నారు. రాజమెహల్లా వాల్మీకి నగర్‌లో జ్ఞాన పంచాయితీ జరిగింది. స్థానికుల జ్ఞానం విశ్వవిద్యాలయాల చదువుల జ్ఞానం కన్నా నిత్యం ఉపయోగపడుతుందన్నారు.

16-10-2016న వారణాసిలోను, డిసెంబర్ నెలలో ఇండోర్‌లోను జరగబోయే వృత్తిదారుల, రైతుల, మహిళల మరియు ఆదివాసీల, మహాపంచాయితీలలో అందరూ పాల్గొనాలని తీర్మానించారు.

**- ఇండోర్ ప్రతినిధి**

# వారణాసిలో విజయవంతమైన మహా పంచాయత్

16 అక్టోబర్ 2016న గంగానది ఒడ్డున భైంసాసుర ఘాట్ వద్ద తల పెట్టిన రైతుల, వృత్తిదారుల, మహిళల, ఆదివాసీల మహాపంచాయత్ గురించి చుట్టుప్రక్కల 5, 6 జిల్లాలలోనే కాకుండా సుదూరప్రాంతాలలోని జార్ఖండ్, బీహార్, బెంగాల్‌లోని ప్రాంతాలలో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింది.

15వ తేదీన జరిగిన జైగురుదేవ్ సభలో జరిగిన తొక్కిసలాటలో పెద్ద ఎత్తున జనం చనిపోవడంతో 16వ తారీఖున జరిగే సభ అనిశ్చిత స్థితిలోకి నెట్టబడడం, పోలీసుల ఆంక్షల మధ్య సుమారు 4 గం॥ల పాటు కనీసం 400 మంది రైతులు, మహిళలు, వృత్తిదారులు, చిన్నదుకాణాదారులుతో జరిగింది. సభ చుట్టూ పోలీసులు వలయంగా ఏర్పడటమే కాక త్వరగా సభ ముగించమని నిర్వాహకుల మీద పదే పదే ఒత్తిడి చేయడం జరిగింది. సభకు వచ్చిన 200 మందికి పైగా మహిళలు తమ ప్రసంగాల ద్వారాను, తమ నినాదాలతోనూ ప్రశాంతంగా జరుగుతున్న తమ సభను పోలీసులు అడ్డుకోవడం సబబుకాదని నినదించారు.

బీహార్, బెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి లోకవిద్యాజనాందోళన ప్రతినిధులతో పాటు భారతీయ కిసాన్ యూనియన్ నాయకులు సభకు హాజరయ్యారు. మధ్యప్రదేశ్ నుండి సంజీవ్‌దాజి నేతృత్వంలో మరో 100 మందికి పైగా కార్యకర్తలు సభా స్థలానికి ఆలస్యంగా చేరుకోవడంతో ముగిసిన సభను మరల పున: ప్రారంభించడం జరిగింది. నేటిదాకా భారతదేశంలో జరిగిన సమావేశాలకు భిన్నంగా ఈ సమావేశంలో 80 శాతం వక్తలు మహిళలే. దిలీప్ కుమార్ డిలీ సభను ప్రారంభిస్తూ ప్రకృతి నుండి అనేక పంటలు పండించి మానవ జాతి మనుగడకు కారణమైన రైతుల కన్నా జ్ఞానమంతులు లేరని రూ. 6000-10000 ల మధ్య రాబడితో కుటుంబాన్ని నడిపే మహిళలు లక్షలాది రూపాయలు తీసుకొని కుటుంబాన్ని సరిగా నడపలేని ప్రొపెసర్ల కంటే జ్ఞానవంతులనీ, కొండలపై లభించే రాళ్ళను సేకరించి దాన్ని సమపాళ్ళలో కరిగించి వ్యవసాయ పనిముట్లు, చేతితో చేసే ఆదివాసి వృత్తిదారులు కోట్లరూపాయల పెట్టుబడితో ఫ్యాక్టరీలు నడిపేవారికంటే జ్ఞానవంతులని, తక్కువ పెట్టుబడితో స్థానిక అవసరాలు తీర్చడానికి వివిధ ఉత్పత్తిదారుల వద్ద సేకరించిన వస్తువులు వినియోగదారులకు అందించే చిరువ్యాపారులు రిలయన్స్ ఫ్రెష్, హెరిటేజ్, మోర్, వాల్ మార్ట్, డీమార్ట్ మొదలైన కోట్ల రూపాయల పెట్టుబడితో నడిచే సూపర్ బజార్ల కంటే జ్ఞానవంతులని ఒక్కమాటలో చెప్పాలంటే విశ్వవిద్యాలయాల చదువులో లేని సామాన్య ప్రజల వారసత్వ జ్ఞానంతోటే అనుకరణతో వచ్చిన జ్ఞానంతోటే, స్థానిక జ్ఞానంతోటే సమాజం నడుస్తోందని ఇటువంటి జ్ఞానులతో నిండిన లోకవిద్యజనాందోళన పంచాయతీకి అందరినీ ఆహ్వానిస్తూ ప్రేమలతాసింగ్‌ని మహిళల జ్ఞానంపై విశ్లేషించమని ఆహ్వానించడంతో సభ స్వరూప స్వభావాలు మారిపోయాయి.

శ్రీమతి ప్రేమలతాసింగ్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలనుంచి, చిన్న చిన్న రుగ్మతలతో ఉన్న యువకులు, మధ్యవయస్కుల నుంచి, వార్ధక్యంలో వున్న పెద్దలందరికి సేవచేసే మహిళ ఒక డాక్టర్‌గా, నర్సుగా సేవలందిస్తున్నారని, వచ్చిన బంధుమిత్రులకు, ఆకస్మిక అతిధులకు వంటావార్పులతో స్వాగతం పలికే మహిళ హోటళ్ళ మేనేజిమెంట్ కంటే జ్ఞానవంతులని, స్కూళ్ళకు పంపే పిల్లలకు కూర్చోబెట్టి హోం వర్కులు చేయించే తల్లులు ఉపాధ్యాయులతో సమానమని ఇంట్లో ధరించే వస్త్రాలను చిరిగిన వెంటనే కుట్టడం, ఉతకడం, ఇస్త్రీ చేయడంతో మహిళ ఇంటి ఖర్చులో 20-25 శాతం ఖర్చు ఆదా చేస్తోందని, ఇంట్లో వారి జీర్ణశక్తిని బట్టి, ఆర్థిక స్థితిని బట్టి వంటలలో గోధుమ, జొన్న, బియ్యంతో ఇతర రకాల తృణధాన్యాలతో రకరకాల వంట పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడే మహిళ, అత్యవసరాలలో తన దగ్గర ఎప్పటికి దాచే బంగారాన్ని కుదువపెట్టి డబ్బులు సమకూర్చే మహిళ బ్యాంకర్ సేవలందిస్తూ ఇలా ఒకటేమిటి కుటుంబానికి కావాల్సిన అన్ని రకాల యాజమాన్య చర్యలు మహిళల వల్ల మాత్రమే సాధ్యమౌతాయని, మహిళల లేని ఇళ్ళు అస్తవ్యస్తంగా వుండడాన్ని గమనించలేదా అని ప్రేమలతా సింగ్ ప్రశ్నిస్తూ ఒకరి తర్వాత ఒకరు మహిళలను ప్రసంగిచడానికి ఆహ్వానించారు.

గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మహిళను మాట్లాడమని అందరూ ప్రోత్సహించడంతో వేదికపై ఎప్పుడూ ఉపన్యాసాలు ఇవ్వని ఆ మహిళ ఒక పాటద్వారా సమాజానికి, కుటుంబానికి, గ్రామానికి, ఒకటేమిటి అన్ని రంగాలలోనూ మహిళలు చేసే సేవలను ఉద్వేగంతో ఆలపించారు.

ఇండోర్ నుంచి వచ్చిన శ్రీమతి దామ్లే మాట్లాడుతూ ఈ రోజు స్వయం సహాయక బృందాలుగా మహిళలు ఆహార పదార్థాలు అప్పడాలు, వడియాలు, మిఠాయిలు, జంతికలు, పొడులు, పచ్చళ్ళు పెద్ద ఎత్తున పరిశ్రమలో తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారని, స్థానికంగా తయారైన ఈ వస్తువులకు గిట్టుబాటు ధర లభిస్తే మహిళలకు న్యాయం జరుగుతుందని చెబుతూ ప్రతీ వ్యక్తికి పనిచేసే హక్కు, చేసే పనికి 7వ వేతన సంఘం నిర్ణయించిన 18 వేల రూ॥ల కనీసం వేతనం ప్రతీనెల వచ్చేలా ఏర్పాటు చెయ్యాలని భారతదేశంలో ప్రతీ ఒక్కరూ తమ లోకవిద్యతో పనిచేసే హక్కు, ప్రతీ నెల 18 వేల రూ॥లు కనీసం వేతనం పొందేహక్కు ప్రాథమిక హక్కుగా చూడాలని చెప్పడం జరిగింది.

తరువాత మాట్లాడిన భారతీయ కిసాన్ యూనియన్ ఉత్తరప్రదేశ్ అధ్యక్షులు పెట్టిన పెట్టుబడులే రాక వ్యవసాయం నష్టదాయకమౌతోందని, ఆత్మగౌరవంతో జీవించే రైతు అప్పుల ఊబి నుండి బయటపడలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని ప్రతీ రైతు వేకువజాము నుండి రాత్రి వరకు పొలంలోను లేక ఆ వ్యవసాయానికి సంబంధించిన పనుల కోసం ఆఫీసుల చుట్టూ, వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నాడనీ అటువంటి రైతుకు ఏ సాంకేతిక జ్ఞానంలేకుండా చెప్పే పని చేసే చప్రాసీకిచ్చే 7వ వేతన సంఘం సిఫార్స్ చేసే మూలవేతనం 18 వేలు ఇతర భత్యాలు కలిపి 25 వేల రూపాయలు నెలకివ్వాలని మంచి భోజనం, వైద్యం, విద్య రైతు కుటుంబాలకు దూరమౌతున్నాయని, కనీసం చప్రాసివేతనం అయినా ప్రతినెలా ఇవ్వాలని అటువంటి ప్రభుత్వ స్థాపన జరగాలని కాంక్షించారు. తరువాత మాట్లాడిన ఇసాన్ అలీ వ్యవసాయం తర్వాత అత్యంత పెద్ద ఉపాధి రంగం కట్టుకునే బట్ట, కప్పుకునే దుప్పటి, తుడుచుకునే తువ్వాలు, అలంకరించే వస్త్రాలు తయారుచేసే నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడటానికి ప్రధాన కారణం వారి విద్యకు తగిన కనీసవేతనం ప్రభుత్వోద్యోగులతో సమానంగా ఉండాల్సిన అవసరాన్ని దాన్ని ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో పొందుపరచాల్సిన అవసరాన్ని చెబుతూ పారిశ్రామికవేత్తలు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ద్వారా మన కోర్కెలను వ్యతిరేకిస్తారు కనుక మనం వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారంచేసి సమీకరించి పెద్ద ఎత్తున తమ కోర్కెలకు మద్దతు తెలిపే పంచాయితీల నిర్వహణ అవసరాన్ని చెప్పారు.

చివరగా మాట్లాడిన లోకవిద్యా జనాందోళన జాతీయ కన్వీనర్ సునీల్ సహస్రబుద్దే మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం న్యాయమైన లోకవిద్యజనాందోళన కోర్కెలను ప్రభుత్వం తీర్చాలంటే రైతులు, వివిధరంగాల వృత్తి దారులు, మహిళలు, ఆదివాసీలు ఒక్క మాటలో చెప్పాలంటే లోకవిద్యాధరులంతా ప్రతీ రాష్ట్రంలోనూ ఒక సంవత్సర కాలంలో పంచాయితీల పేరుతో మహాసభలు నిర్వహించి సరిగ్గా సంవత్సరం తర్వాత మళ్ళీ ఇదే భైంసాసుర ఘాట్‌లో జాతీయ మహాపంచాయత్ జరపాలని చెప్పడం జరిగింది. మహాపంచాయతీ కింది తీర్మానాలతో సభ ముగిసింది.

1. ప్రతీ రైతుకు, వృత్తిదారులకు, మహిళలకు, ఆదివాసీలకు చిన్న దుకాణాదారులకు ఒక్కమాటలో చెప్పాలంటే తమ జ్ఞానంతో బతికే ప్రతీ ఒక్కరికి ప్రభుత్వోద్యోగులతో సమానంగా ప్రతీ నెల కనీసం వేతనం వచ్చే వ్యవస్థ ఏర్పాటు చేయాలని దీన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తీర్మానించడమైనది.
2. ప్రతీ తాలూకా, జిల్లా సభలు ఏర్పాటు చేసి ఒక సం॥లోపు ప్రతీ రాష్ట్రంలోనూ పై కోర్కె ఆమోదించాలని, పంచాయితీలు ఏర్పాటు చేయ్యాలని, అంతిమంగా జాతీయ పంచాయితీ వచ్చే సంవత్సరం ఇదే రోజున ఇదే వారణాసిలో జరపాలని తీర్మానించడమైనది.
3. లోకవిద్యతో జీవించే వివిధ వర్గాల మధ్య సుహృద్భావ వాతావరణం కలిగించి వారి ఉత్పత్తులను మాత్రమే స్థానిక బజార్లలో కొనడం ద్వారా వారి మధ్య పూర్తి ఐక్యత సాధించవచ్చని తీర్మానించడమైనది.
4. ఈ పంచాయితీకి వచ్చిన ప్రతీ కార్యకర్త ఈ తీర్మానాల కనుగుణంగా సంవత్సరం పొడుగునా పని చెయ్యాలని తీర్మానించడంతో సభ ముగిసింది.

అక్టోబర్ 17న జరిగిన లోకవిద్యజనాందోళన విస్తృత జాతీయ కార్యవర్గ సమావేశంలో ప్రస్తుత ప్రచారం దక్షిణాదిన, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రాలతోపాటు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలనుంచే కాకుండా బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల దాకా విస్తరించే అవకాశాలు చర్చించడం జరిగింది. ప్రచారానికి స్థానికంగా పనిచేసే సభ్యులకు మద్దతుగా దేశంలో ఇతర ప్రాంతాల సభ్యులు కూడా కలిస్తే ప్రచారానికి ఊపువచ్చే అవకాశాలున్నాయని చర్చించడం జరిగింది. మొట్టమొదటిసారి భారతదేశంలో ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి పత్రికలో మనం ప్రచురించిన లోకవిద్య పర్‌స్పెక్టివ్స్ పుస్తక సమీక్ష గురించి విస్తృతంగా రాయడం జరిగింది. దీంతోపాటు ప్రపంచవ్యాప్త జ్ఞాన ఉద్యమాల మీద మౌలిక మార్పుమీద పరిశోధన చేసి జర్మనీలో డాక్టరేట్ డిగ్రీ సంపాదించిన కుమారిలీనా యొక్క పరిశోధన పుస్తకంలో ప్రపంచవ్యాప్త మౌలిక మార్పులకు దారితీసే ఉద్యమాల్లో లోకవిద్యజనాందోళన ఉద్యమం రాబోయే రోజులలో ప్రముఖ పాత్ర వహిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేయడం వివిధ విశ్వవిద్యాలయాల్లో లోకవిద్య అనే మాటను అది విశ్వవిద్యాలయం బయట నుంచి వచ్చిన జ్ఞానంగా విశ్వవిద్యాలయాల వారు గుర్తిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

**- వారణాసి ప్రతినిధి**

# ఔరంగాబాద్ లోకవిద్యజనాందోళన సమావేశాలు

నవంబరు 18, 19 తేదీలలో ఔరంగాబాద్ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో లోకవిద్యజనాందోళన కార్యకర్తలు సంజీవ్ దాజీ ఆధ్వర్యంలో నాలుగు సమావేశాలతోపాటు, పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 17వ తేదీ ఉదయం విశ్లేషిస్తూ న్యాయవాది రమేష్ కందగల్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సమావేశంలో రమేష్ కందగల్ ఆధ్వర్యంలో దళితులు పాల్గొన్నారు. దళితులపై అత్యాచారాలకు, దాడులకు నిరసనగా లక్షలాది దళితుల మౌన ప్రదర్శనకు నాయకత్వం వహించిన రమేష్ కందగల్ మాట్లాడుతూ ఆశ్రమం, వారణాసి, సత్సంగ్ అనే పదాలు ఆర్.ఎస్.ఎస్ భావజాలానికి ప్రతీకలని, మార్క్స్, అంబేద్కర్ భావజాలం దీనిలో ప్రతిబింబించడం లేదని వివరణ కోరడం జరిగింది. దీనిపై విస్తృతంగా స్థానిక మరాఠిలో మరియు హిందీలో గిరిష్ సహస్రబుద్దే వివరణ ఇస్తూ దరిద్ర్యాన్నుంచి విముక్తి పొందడానికి ధనిక, పేద అంతరాలను తొలగించాలని, మార్క్స్ మాటలనూ సమాజంలో అన్ని కులాలవారు సమానమే ప్రతీ ఒక్కరికి, ఇతరులతో పాటు చదువు, ఉద్యోగం, సామాజిక వనరుల ఉపయోగంలో ఎటువంటి విచక్షణను సహించని అంబేద్కర్ ఆలోచనా విధానాన్నీ ప్రకృతి సహజ వనరులతో, మానవ శ్రమతో స్థానిక అవసరాల మేరకు ఉత్పత్తిని సాగించాలనే ప్రకృతిని రక్షించాలనే గాంధీజీ ఆలోచనలనూ లోకవిద్యజనాందోళన స్వీకరిస్తూ ప్రస్తుత అభివృద్ధి నమూనాకు ప్రత్యామ్నాయంగా నూతన అభివృద్ధి నమూనాలో లాభా పేక్ష లేకుండా ఆరోగ్యవంతమయిన అభివృద్ధి, అందరికీ అభివృద్ధి, ప్రకృతిని కాపాడే అభివృద్ధి, ప్రమాదరహిత అభివృద్ధి, లాభపేక్ష రహిత అభివృద్ధి అంతిమంగా ప్రేమ, అభిమానంతో ప్రపంచవ్యాప్తంగా ప్రతీచోటా స్థానిక స్వతంత్ర ఆర్థిక వ్యవస్థల నిర్మాణం లోక విద్యాజనాందోళనకు పునాది అని విశ్లేషించడం జరిగింది.

చివరగా గాంధీ, మార్క్స్, అంబేద్కర్ ఆలోచనలతోపాటు నూతన వ్యవస్థ నిర్మాణానికి అడ్డంకిగా వున్న కుల, మత, ప్రాంత విభేదాలతో పాటు ఆర్థిక వ్యత్యాసాలు లేని నూతన వ్యవస్థ నిర్మాణానికి అవసరమయ్యే తాత్విక చింతన ప్రజలలో నుండి పుడుతుందని, కేంద్రీకృత ఆర్థికశక్తి ఈ రోజు ప్రపంచాన్ని శాసిస్తోందని, దీని నిర్మూలనతోనే విముక్తి సాధ్యమని వివరించడం జరిగింది.

శ్రీ రమేష్ కందగాలే మాట్లాడుతూ చనిపోయిన జంతువులను తీసివేయడానికి, చర్మాలను వలిచి చెప్పులు కుట్టడానికి, మానవ వ్యర్థాలు ఎత్తిపోయడానికి పరిమితమైన పారంపర్య విద్యను వదిలితేనే గాని దళితులు సమానత్వం సాధించలేరని, అంటరానితనం నిర్మూలన అసాధ్యమని అంబేద్కర్ చెప్పిన మాటలపై విశ్లేషణ కోరడం దానిపై డా॥ క్రిష్ణంరాజులు, డా॥ గిరీష్ ఇది అతిక్లిష్టమైన సమస్య అని, దీనిని నిర్మూలించడానికి ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది దీనికొక పరిష్కారం కనిపెట్టడానికి మనమందరం కల్సికూర్చొని ఆలోచించాలని, వివిధ ప్రాంతాలలో వివిధ మార్గాలు అన్వేషించడంలో శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం వుందని చెబుతూనే ఈనాడు ఈ సమాజంలో ప్రజలు బతుకుతున్నారంటే చనిపోయిన ప్రాణులను వివిధ పద్ధతుల్లో తొలగించడం, మురికికాలువల, మరుగుదొడ్ల నిర్వహణ చేయడం ద్వారానే సాధ్యమైందని, ఈ పనులు చేసే వారికి ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనం చెల్లించకపోవడం, వారి ఉద్యోగానికి అత్యవసరమైన ఆరోగ్యభీమా, ఉచిత వైద్యం చేయకపోవడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరినే సూచిస్తోందని మనం జరపబోయే పంచాయితీలలోనే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం అన్వేషించాలని వివరించడం జరిగింది. దీనితోపాటు లోకవిద్య సమాజంలో వివిధ ప్రాంతాలలో అమలులోవున్న పదాలు ఆశ్రమం, సత్సంగ్, జ్ఞానం వగైరా మాటల్ని బుద్ధుడు మొదటి ప్రవచనం చెప్పిన సారనాథ్‌లో లోకవిద్యా ఆశ్రమం స్థాపించామని బుద్ధుడు హిందూ మతాన్ని ప్రశ్నించిన పవిత్ర ప్రదేశంలో లోకవిద్య సమావేశాలు, సత్సంగ్‌లు జరుపుతున్నామని వీటికి ఆర్.ఎస్.ఎస్, బిజెపిలకు సంబంధం లేదని వివరించడం జరిగింది. సుమారు 100 మందికి పైగా హాజరైన సభలో పై వివరణల అనంతరం లోకవిద్యజనాందోళనతో పాటు రాబోయే రోజులలో విస్తృతంగా పాల్గొనాలని తీర్మానించడం జరిగింది.

17వ తేదీన మధ్నాహ్నం జరిగిన మైనారిటీల సమావేశంలో వివిధ వృత్తులలోవున్న వివిధ మతాలవారందరూ ఆ వృత్తిలో జ్ఞానులని, వారి జ్ఞానం ద్వారానే సమాజానికి కావాల్సిన వస్తువులు, సేవలు అందిస్తున్నారని, లోకవిద్యజనాందోళన మత ప్రాతిపదికన కానీ, కులప్రాతిపదికన కానీ ఎటువంటి సభలు, పంచాయితీలు నిర్వహించదని, సంపాదనకు సమాజ అవసరాలకు పనికి వచ్చే జ్ఞానుల సభలను పంచాయితీ పేరుతో నిర్వహిస్తుందనే వివరణ తర్వాత స్థానిక మైనారిటీలంతా రాబోయేం రోజులలో లోకవిద్యజనాందోళనలో ముందు భాగాన ఉంటామని పేర్కొన్నారు. 17వ తేదీ సాయంత్రం స్థానిక పార్కులో కళాకారుల సభలో పెద్ద ఎత్తున సత్సంగ్ జరిపారు. సత్సంగ్‌లో వివిధ వృత్తులలో సమాజానికి సేవచేసే వారంతా సమానమనే భావన, వారంతా ఐకమత్యంగా ప్రతీ నెలా ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనాలు పొందాలనీ, తమ ఐక్యత ద్వారానే ప్రభుత్వం మీద వత్తిడి తీసుకు రావాలనీ కుల, మత, ప్రాంత, భాష, లింగ బేధాలు చర్చించరాదని, ప్రస్తుత అభివృద్ధి నమూనాలో విషతుల్యమైన ఆహార పదార్థాలు, ప్రకృతి విధ్వంసకర విలాసాలు, అలంకరణ వస్తువులు ప్రజలకు పనికి రావని, మానవతా విలువలతో, ప్రేమతో అభిమానంతో, సత్యం, అహింసలతో జీవించాలనే కబీర్‌లాంటి, రవిదాస్ లాంటి సాధుసంతుల బోధనలు ప్రచారం చేయాలని లోకవిద్యజనాందోళన కళాకారులు తీర్మానించారు.

18వ తేదీ సిడ్కో కాలనీ మధ్య గల స్థానిక కళ్యాణమండపంలో మధ్యాహ్నం సుమారు 100 మంది మహిళలతో పంచాయితీ జరిగింది. సభను ప్రారంభిస్తూ సంజీవ్‌దాజి లోకవిద్యజనాందోళన ప్రధానంగా రైతులు, వృత్తిదారులు, ఆదివాసీలు, స్థానిక చిన్నదుకాణాదారులతో పాటు మహిళలు కూడా లోకవిద్య జనాందోళనలో భాగమని, ఈ ఐదు వర్గాలవారు సమాజాన్ని ముందుకు తీసుకువెడుతున్నారని, వీరిలో ఎవరికైనా ప్రతినెలా ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం దొరికే వ్యవస్థను నిర్మాణం చేయాలని మహిళలు ముఖ్యంగా తినుబండారాల ఉత్పత్తి, రెడీమేడ్ దుస్తువుల తయారీ మరియు స్థానిక వస్తువులతో గృహోపకరణాలు, అలంకార వస్తువులు తయారీ రంగంలో ఉపాధి పొందగలరని, వీటితో పాటు గృహంలో అనేక కార్యక్రమాలకు అంకితమై ముందుండి కుటుంబ వ్యవస్థను కాపాడటంలో వారికి వారే సాటి అని వివరించడంతో ముగించారు. ఇండోర్ నుంచి వచ్చిన మహిళ నాయకురాలు శ్రీమతి దామ్లే మాట్లాడుతూ మహిళ ఉన్న ప్రతీ గృహంలో ఒక నర్సు, అత్యవసర పరిస్థితుల్లో ఒక వైద్యుడు, ఒక మంచి వంటవాడు, ఒక మంచి ఆర్థిక నిపుణురాలు, ఒక మంచి సమర్థురాలైన కంపెనీ నిర్వహణాధికారితో పాటు అనేక ఇతర కార్యక్రమాల ఏకధాటీగా చేసే మహిళలు వారు చేయని వృత్తులు లేవని వివరించారు. మానవ వ్యర్థాలను తరలించే షెడ్యూల్డ్ కులాలవారిని అంటరాని వారిగా చూసే వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రతీ మహిళా తన పిల్లలు విసర్జించిన వ్యర్థాలను తియ్యడం లేదా? అంతమాత్రాన ఆమె అంటరానిదై పోతుందా? అలాగే ఆ పనిచేసే వారెవరయినా అంటరానివారయితే మొత్తం మానవ జాతే అంటరాని వారని ఉద్వేగంగా ప్రసంగించారు. స్థానిక మహిళామండలి అధ్యక్షురాలు సుదీర్ఘంగా పై విషయాలను సమీక్షిస్తూ రాబోయే లోకవిద్య జనాందోళన పంచాయితీలలో మహిళలు ముందు భాగాన వుండి నడపాల్సిన బాధ్యతను గుర్తుచేసారు.

18వ తేదీ సాయంత్రం పాత్రికేయుల సమావేశంలో లోకవిద్య అంటే ఏమిటి? లోకవిద్యజనాందోళన సంస్థ నూతన మానవ నిర్మాణానికి ప్రజలను సమీకరించడానికి ఏర్పాటు చేశామని వివరించడం జరిగింది. అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతూ లోకవిద్య జనాందోళనకు ఇప్పటిదాకా ఉన్న వివిధ రాజకీయ పార్టీల యొక్క భావజాలం కానీ, వివిధ సామాజిక వేత్తల భావజాలంకానీ, వివిధ ఆర్థిక వేత్తల ఆర్థిక వ్యవస్థకానీ మార్గదర్శకాలు కావని, మానవుడు తోటి మానవుడ్ని దోచుకొని, ప్రకృతిని రక్షించి కొత్త తరానికి అందించే అభివృద్ధి నమూనాతో పాటు ప్రేమ, అభిమానం, పనిచేసే ప్రతీ ఒక్కరికి పని లోకవిద్యతో సంవత్సరం అంతా పనిచేసే హక్కు, ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వోద్యోగులతో వేతనం పొందే హక్కు కలిగి వుండే నూతన వ్యవస్థ నిర్మాణంకోసం సభలు, సమావేశాలు, ప్రచురణలు, కరపత్రాలు చేయడం జరుగుతోందని ఈ కార్యక్రమం తూర్పున బెంగాల్, ఒరిస్సా, ఉత్తరాన బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యభాగాన చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్‌లలో, పశ్చిమాన మహారాష్ట్ర, దక్షిణాదిన తెలంగాణా, ఆం.ప్ర., కర్నాటక రాష్ట్రాలలో ఇప్పటికే అనేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని వివరించడం జరిగింది. కేంద్ర నాయకత్వం గురించి పదే పదే ప్రశ్నించిన పాత్రికేయులకు వివరణనిస్తూ స్థానికంగా వృత్తిదారుల నాయకత్వంలో జరిపే పంచాయితీలే అంతిమ నిర్ణయాలు తీసుకుంటాయని, ఈ పంచాయితీలన్నీ సమన్వయం చేయడానికే జాతీయ కార్యవర్గం అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సునీల్‌సహ్రసబుద్దే, క్రిష్ణరాజులు కన్వీనర్లుగా పనిచేస్తోందని వివరించారు.

**- ఔరంగబాద్ ప్రతినిధి**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.

Date of posting 10 & 25 every month
**RNI Regd. No. APBIL/2012/50668**

Date of publication 25-12-2016
**Postal Regn. No. HSE/677/2015-2017**



# لوک ودھیا جن اندولن کے بڈتے کدم

حال ہی میں اندور (مدھیہ پردیش) میں ۲۱ سے ۲۵ ستمبر تک ، وارانسی (اتر پردیش) میں ۱۷ – ۱۸ اکٹوبر تک اور اورنگآباد (مہاراشٹرا) میں ۱۷-۱۸ نومبر تک ، بیٹھکیں ہوئی جنمے یہ چرچا ہوئی کہ لوک ودھیا کی بنیادی طاقت پے ہندوستانی معاشرہ کو کیسے ترتیب میں لایا جا سکتا ہے. ان بیٹھکوں میں بڈی تعداد میں شامل ہونے والے لوگ الگ الگ مجحب اور جاتی سے تھے ، جیسے کہ ناری سماج ، مسلم سماج ، بودھ سماج اور ہندو سماج سے جوڑے دلت اور پچڑے ورگ کے لوگ. انکا مجحب اور جاتی الگ الگ ہوتے ہوئے بھی ان سب کی ایک ہی پہچان ہے کہ وہ سب لوک ودھیا کے سوامی ہیں. ہندوستان کی آبادی کا ۸۰ % حصّہ انکا ہے اور یہ سب اپنا اپنا روجگار لوک ودھیا کی بنیادی طاقت سے کماتے ہیں. ان سب کا رشتہ کسانی، کاریگری اور فٹکر ویوسایوں سے ہے. یہ کھیتی کرتے ہیں جسمے اورتیں اور دلت بھی شامل ہوتے ہیں؛ کاریگری سے جوڑے لوگ پیشے سے بنکر، ترکھان، لوہار، کمہار، سونے اور چاندی کے گیھنے بنانے والے، کپڑوں پر نکش نکاری کا کام کرنے والے، مٹی کے کھلونے بنانے والے، عادی ہیں. انکے علاوہ مچھورے اور نمک کے پیداوار کرنے والے، ریڈی پے سامان بچنے والے ہیں. ان سب کاموں سے انکے اپنے اپنے علم جوڑے ہیں. یہ الگ الگ کسم کے علم (ودھیا/ ہنر) انہونے کسی سکول یا کولیج میں حاصل نہی کئے، بلکہ اپنے بجرگوں سے یا پھر سماج میں کسی اور سے حاصل کئے ہیں اور اس علم کی طاقت پے جندگی بھر سماج اور دیش کی ضرورتوں کو پورا کرنے میں لگے رہتے ہیں؛ جو ودھیا سماج سے حاصل کی گیی ہو اسے لوک ودیا کہتے ہیں اور یہ سماج میں پنپتی ہے اور اسی میں گول مل جاتی ہے؛ یہ لوگوں کو سماج سے جوڑے رکھتی ہے اور انھے پرایا نہی بناتی. بیٹھکوں میں پہلے لوک ودھیا پر بات ہوئی اور پھر لوک ودھیا جن اندولن کے ارادھوں پے چرچا ہوئی. یہ اندولن کیا حاصل کرنا چاہتا ہے، اسپے بات ہوئی. لوک ودھیا جن اندولوں کے ارادے کچھ اس طرح بیان کئے گئے:

لوک ودھیا جن اندولن کا یہ ماننا ہے کہ علم / ودھیا / ہنر ایک انسان کسی بھی طریقے سے حاصل کر سکتا ہے اسلئے یہ ضروری نہی کہ اسکے لئے اسے سکول اور کولیج ہی جانا ہے؛ جسکے پاس ہنر ہے اور جسسے وہ اپنی روجی روٹی کماتا ہے وہ انپڑ نہی کیونکہ اسکا اپنا گیاں / ویگیاں ہے جسکی طاقت پے وہ محنت مزدوری کرتا ہے. کسی بھی سماج میں ایک انسان کی پہچان اسکے ہنر سے ہوتی ہے ؛ جیسے کہ ہم کسی کو ڈاکٹر، انجنیئر یا پھر وکیل، عادی سے جاتے ہیں، ٹھیک ویسے ہی کوئی بنکر ہے یا ترکھان وگیرہ وگیرہ. اسلئے ایک انسان کو اسکی جاتی اور مجحب سے نہ بلکی اسکے علم / ہنر سے پہچانا چاہیے. ایک سماج کتنی ترقی کر رہا ہے یہ جاتی یا مجحب طے نہی کرتے بلکی سماج میں ابرتے ہنر کرتے ہیں. اگر علم / ہنر انسان کی پہچان بنتی ہے تو سماج کو مجحب اور جاتی کی بنیاد پر بانٹا نہی جا سکتا. مجحب تو اپنے خدا / اشور سے رشتہ جوڑنے کا ایک زریا ہے اور یہ صرف اور صرف ایسے کام کرنے کی اججت دیتا ہے جسسے سماج خوشحال ہو؛ ہر ہنرمند اپنے اپنے مجحب کی نصیحت کو مانتے ہوئے اپنے کام کر سکتا ہے اور کرنا بھی چاہیے لیکن اسکے نام پے سماج میں بٹوارہ کرنا گلت ہے. اسی طرح جو ہنرمند ہے اسکی جاتی بھی اسکا ہنر ہی ہے کیونکی یہ اسکی پہچان ہے. لوک ودھیا جن اندولن یہ نہی مانتا کہ جو سکول یا کولیج نہی گیا وہ پچڑے ورگ کا ہے کیونکی یہ سوچ، جو سماجوں پے تھوپی گیی ہے، لوک ودھیا کو نکارتی ہے اسے سکول اور کالجوں میں حاصل کی گیی ودھیا کے برابر نہی مانتی جو کہ سراسر گلت ہے. کیونکی جس علم کی طاقت سے روجی روٹی کمآیی جائے اور جو سماج کے کام اے وہ کسی اور طریقوں سے حاصل کی گیے علم سے کم نہی. لوک ودھیا کو علم کا درجہ نہ دینا ہی ہندوستانی آبادی کے ۸۰ % حصّے کے استحصال کی وجہ ہے. ایسے نکارتمک رَوَیّہ کو اپناتے ہوئے سیاستدانوں نے ہندوستانی سماج کو مجحب اور جاتی کے نام پر بٹوارہ کرنے میں سفلتا حاصل کی ہے. ان حالتوں کو بدلنے کے لئے اور سماجوں میں خوشحالی لانے کے لئے لوک ودیا جن اندولن انکو علم / ودھیا کے ادھار پر ایک جوٹ کرنے کی مہم ہے. ہر کسم کا علم جسسے سماج کی ضرورتیں پوری ہوتی ہوں، ایک سماں ہے اور انمے سے کوئی بھی علم چھوٹے یا بڑے کد کا نہیں. جیسے علم کی برابری کا فلسفہ ہر لوک ودھیا کے سوامی پر لاگو ہوتا ہے ویسے ہی لوک ودھیا اور سکولی علم کے بیچ لاگو ہوتا ہے.

جدوجہد یہ ہے کہ لوک ودیا سکول اور کالجوں میں حاصل کی گیی ودھیا کے موافک تسلیم کی جائے؛ یعنی کہ لوکودھیا کا اقبال بھی سکول اور کالجوں میں پایی گیی ودھیا کی طرح بلند ہو.اگر ایسا ہونا ہے تو ہر کسان ، کاریگر اور پیشوروں کی ماسک آمدنی

ایک سرکاری کرمچاری کے برابر طے کی جائے. سکول اور کالجوں میں علم حاصل کرنے کے بعد نوکری کرنے والوں کو جو ویتن ملتا ہے ویسے ہی لوک ودھیا سے جوڈے ہنرمندوں کی آمدنی طے کی جائے جسکے چلتے لوک ودھیا سماج کو ہر ایسی سودھا کو استمال کرنے کا موکا ملے جو دوسروں کو ملتا رہا ہے. اس ملک میں چپراسی کا ویتن طے ہے لیکن بنکر کی روج کی آمدنی طے نہی ہے. بنکری میں جس کسم کے ہنر کا استمال ہوتا ہے وہ چپراسی کے کام میں نہی ہوتا؛ پھر بھی سرکاری چپراسی کا جیون بنکر کے مقابلے کہیں جیادہ خوشحال ہوتا ہے. یہ صرف ایک مصال ہے. لوک ودھیا جن اندولن کی یہ مانگ ہے کہ ہر لوک ودھیا کے سوامی کی آمدنی ایک سرکاری کرمچاری کی طرح پکّی اور نیمیت ہو. جو جتنا کام ۸ گنٹے میں کر سکتا ہے اسکے لیے اتنی ہی آمدنی طے کی جائے جو ایک سرکاری کرمچاری کو دی جاتی ہے اور یہ کم سے کم ایک چپراسی کے ویتن کے برابر ہو. جب تک ایسا نہ ہوگا تب تک لوک ودھیا سماج میں خوشحالی نہی آسکتی. اسکے علاوہ لوک ودھیا سماج کے اندر کی بھی جدو جہد ہے وہ یہ کہ دلت کا کام ایک سماج کو برکرار رکھنے کے لئے اتنا ہی ضروری ہے جتنا کسی کسان، بنکر، عادی کا. کیونکہ گاؤں یا شہر یدی صاف ستھرے نہ ہوں تو ہر کسم کی بیماریاں پیدا ہونگی جس وجہ سے پورا سماج روگیت ہو جاےگا. اسلئے کھیتی مزدوری کے علاوہ جو بھی صاف صفایی سے جڑا کام دلت کرتے ہیں اسے پوری عزت سے دیکھنا ہوگا. اورنگآباد میں ہوئی بیٹھک میں یہ سوال اٹھایا گیا کہ جس کام کی کوئی عزت نہی ویسا کام دلت کیوں کرے. یہ سوال بہت اھم ہے اور اسکا جواب صرف اتنا ہی ہے کہ لوکودھیا سماج کو یہ طے کرنا ہوگا کہ وہ گندگی میں جندگی گجرنا چاھتے ہیں یا نہی ؛ کیا وہ کیی بیماریوں کا شکار ہونا چاہتے ہیں یا نہی. لوک ودھیا سماج کے اندر دلت کے اور انکے نظریے کو بدلنے کی ضرورت ہے کیونکی دلت سماج کے پاسس جو ودھیا ہے اسکے بنا ہر سماج ادھورا ہے. اس پر بھی بات ہوئی کہ کیا کچھ ایسے طریقے نکالے جا سکتے ہیں جنکا استمال کرنے سے انہے اپنے ہاتھوں سے کام نہ کرنا پڑے اور سر پے نہ لادنا پڑے. کچھ سوجاؤ سامنے اہے جن پے آگے بھی وچار کیا جاےگا. دلت سماج کو یہ بھی بھروسہ دلایا گیا کہ لوک ودھیا جن اندولن کسی سیاسی دل سے جڑا نہی ہے؛ کسی سنگٹھن سے جڑا نہی ہے. یہ بھی صاف طور پے بتایا گیا کہ اگر دلت ایسا کوئی کام نہی کرنا چاہتے جسسے انکو بے عزت ہونا پڑے تو کچھ اور کرنے کا فیصلہ انکا ہوگا اور وہ لوک ودھیا سماج سے کیسے جڑے گیں یہ بھی انکا ہی فیصلہ ہوگا. اس بیٹھک میں سبسے بڑی بات یہ تھی کہ پھولے ، شاہو اور امبیدکر وچاروں سے جوڑے سنگٹھنو کے آدھیکش ایڈووکیٹ سری رمیش کھنڈاگلے اس بیٹھک کو چلا رہے تھے. اس بیٹھک کے بعد انکے گھر پے بھی ایک بیٹھک ہوئی اور انہونے اس وچار کو آگے لے جانے کے لئے اور دلت سماج میں اسکے لیے کام کرینگے. اس وچار کو بڑے ستھر پر لے جانے کے لئے رمیش جی نے ۷ – ۸ جنوری ۲۰۱۷ کو مہا سمیلن کا الان کیا ہے جو اس اندولن کے لئے بہت ہممت دینے والی خبر ہے.

اندور کی بیٹھک میں بھی دلت سماج سے جڑے لوگوں نے لوک ودھیا وچار کی سراہنا کی اور اسے جیادہ سے جیادہ عوام تک لے جانے کے لیے اپنے یوگدھان کا وادا کیا؛ انہے اسکا اباس ہوا کہ انسان کی پہچان اگر اسکی ودھیا سے ہو تو بہت سے سماجک ویواد ھل ہو سکتے ہیں.

وارانسی کی بیٹھک کسان – کاریگر مہا پنچایت کے نام سے ہوئی. اس پنچایت میں یہ طے ہوا کہ: ۱. ہر کاریگر اور کسان پریوار میں سرکاری کرمچاری کے برابر کی آمدنی ہو یہ جمیداری سرکار کی ہے ؛ ۲ . یہ مہا پنچایت سبھی کسان اور کاریگر سنگٹھنوں سے التجا کرتی ہے کہ اس مانگ کو پورا کرانے کے لیے جنمت تیار کریں اور سمرتھن جٹائیں؛ ۳ . ہر راجیہ میں اسی مددھے پے کسان – کاریگر پنچایت کا ایوجن ہو ؛ ٤ . ایک سال بعد پھر سے کسان – کاریگر مہا پنچایت ہوگی جسمے لئے گیے فیصلوں کے نتیجوں پے وچار ومرش ہوگا .

کول ملا کے ایک بات جو سمجھ میں آتی ہے وہ یہ کہ لوک ودھیا کا فلسفہ ہندوستانی سماج کو ایک نیی دشا دے سکتا ہے اور مذہب اور جاتی پے بٹوارے کی سیاست پے روک لگا سکتا ہے .

అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే

వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.

జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.

జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.

విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

వ్యాసాలు, ఉద్యమ వార్తలు కాపీల కోసం పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. Telangana- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**BOOK - POST PRINTED MATTER**
**15 DECEMBER - 2016**

**To**

______________________________

______________________________

______________________________

______________________________

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.**